



ఫ్యాక్టరీని తెరిపించేందుకు కృతనిశ్చయంతో ఉన్నాం



• మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

» రైతులు చెరుకు సాగు చేసి.. సహకరించాలి
» బీఆర్ఎస్ నిర్ణయాల వల్లే ఫ్యాక్టరీ మూతబడింది
» రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం
» ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం
» ప్రజలు కోరుకున్న మార్పును చేసి చూపిస్తాం
» రైతులతో ముఖాముఖీలో మంత్రి శీధర్‌బాబు వెల్లడి
» నిజాంషుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన సబ్ కమిటీ

బోధన్‌రూరల్/కోటగిరి, ఫిబ్రవరి24: నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, నిజాంషుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం బోధన్ నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని నిజాంషుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ సిఫార్సుల కమిటీ సందర్శించింది. కమిటీ చైర్మన్ మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబు నేతృత్వంలో కమిటీ సభ్యులు ఫ్యాక్టరీ పరిసరాలను, యంత్రాలను పరిశీలించారు. ఫ్యాక్టరీలోని యంత్రాలను, డిస్‌లరీ యూనిట్లను పరిశీలించి ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2015లో లేఆఫ్‌గా ప్రకటించి తిరిగి పునరుద్ధరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై రైతులు, రైతు సంఘాల నాయకులతో ముఖాముఖీ సమావేశాన్ని ఏర్పాటుచేసి వారి అభిప్రాయాలను సేకరించారు. ఫ్యాక్టరీని తిరిగి తెరిపించాలని రైతులు కోరడంతో ప్రభుత్వం ఫ్యాక్టరీపై సానుకూల నిర్ణయం వెలువరిస్తుందని మంత్రి హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తంచేశారు. ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తే చెరకు పంటను సాగు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రైతులుకమిటీ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సబ్ కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీని రైతులు, కార్మికుల శ్రేయస్సు కోసం తప్పనిసరి ప్రారంభిస్తామని, లాభాల బాటలో పయణించేలా స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. రైతులకు మేలు జరగాలన్నది తమ ప్ర భుత్వ ఆశయమని పేర్కొన్నారు. ఇప్పటికే వ్యవసాయ, పారిశ్రామిక నిపుణులతోనూ చర్చించామన్నారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, పెట్టుబడి సాయం, వడ్డీలేని రుణం వర్తింపజేసేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని భరోసా కల్పించారు. రైతులు క్షేత్రస్థాయిలో నెలకొని ఉండే వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుపుతూ సహకారం అందించాలని కోరారు.

• ప్రజలు కోరుకున్న మార్పును చేసి చూపిస్తాం..

రాష్ట్ర ప్రజలు కోరుకున్న మార్పును చేసి చూపించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీలలో రెండు హామీలైన మహిళలకు ఉచితఆర్టీసీ బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. మరో మూడురోజుల్లో రెండు హామీలైన 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్‌సిలిండర్ అమలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. రైతులకు మరింత మేలు చేకూర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తమ ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని అంశాలను నిశితంగా పరిశీలిస్తుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు తరహాలోనే జిల్లాలను, ముఖ్య పట్టణాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో వ్యవసాయ, వ్యవసాయ అను బంధ పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పిస్తామన్నారు. తద్వారా రైతులతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. చిన్నపరిశ్రమలను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారిని తమ ప్రభుత్వం ప్రోత్సహించడంతోపాటు 10రోజుల్లోనే ప్రత్యేకపాలసీ తెస్తామన్నారు.

• రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన బీఆర్ఎస్

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సంక్షేమ పథకాలు అమలు నిధుల కొరత అడ్డంకిగా మారిందన్నారు. తాము ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదంటూ ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ నాయకులు సైతం ఫ్యాక్టరీ విషయంలో తగిన నిర్ణయం తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఫ్యాక్టరీ మూతబడి బీజేపీ ఎంపీ పట్టించుకోకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రజాసమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తవించే వారినే ఎన్నుకోవాలని కోరారు.

చెరుకు సాగుకు కేంద్రం సహకరించాలి: ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



చెరుకు పంటసాగు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని, తద్వారా పంట సాగు చేసే రైతులు అయోమయానికి గురవుతున్నారని, ఈ సమస్యపై కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి చెరుకు సాగును ప్రోత్సహించాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి డిమాండ్‌చేశారు. చెరకు సాగుతో చక్కెరతోపాటు ఇథనాల్ ఉత్పత్తి అవుతుందన్నారు. కేంద్రప్రభుత్వం డీజీల్‌పై 30లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని, ఇథనాల్ వినియోగంలోకి తీసుకువస్తే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తగ్గుతుందని చెప్పారు.

సాగుచేసే రైతులకే రైతుబంధు ఇవ్వాలి: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



రాష్ట్రంలో పంట సాగుచేసే రైతులకే రైతుబంధు ఇవ్వాలని, ఐదు ఎకరాల లోపు రైతుబంధు పరిమితం చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ విషయంలో టీడీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శాపంగా మారి నిర్వాహణలో ఆటంకాలు ఏర్పడ్డాయి. ఫ్యాక్టరీని ప్రభుత్వపరం చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ మూతపడేలా చేసింది.

బీఆర్ఎస్ రైతాంగాన్ని మోసం చేసింది..

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసిందని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ అన్నారు. చెరుకు పంటను పండిస్తున్న రైతాంగానికి, చక్కెరను ఉత్పత్తి చేసే పరిశ్రమలను నష్టాల పాలు చేసేలా కేంద్రం అనుసరిస్తున్న అంతర్జాతీయ మార్కెట్ విధానాలపై ఐక్య ఉద్యమాన్ని చేపడతామని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ అన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని శనివారం పరిశీలించడానికి వచ్చిన కేబినెట్ సబ్ కమిటీకి వామపక్ష పార్టీల తరఫున వినతిపత్రం అందించారు. మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కవిత ఫ్యాక్టరీ ఆస్తులను కాజేయడానికి, తానే ఫ్యాక్టరీని నడుపుకోవడానికి కుట్రలు పన్ని నడిచే ఫ్యాక్టరీని బంద్ చేయించిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో రైతుల, ప్రజల, కార్మికుల అభిప్రాయాలను గౌరవించే విధంగా పాలన కొనసాగాలని అభిప్రాయపడ్డారు.

వేతన బకాయిలను చెల్లించాలి

నిజాంషుగర్ ఫ్యాక్టరీ లేఆఫ్ అయిన నాటి నుంచి కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలు చెల్లించాలని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కార్మికసంఘాల నాయకులు శనివారం మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఉపేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిజాంషుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, నాగేశ్వర్ రావు, శ్రీధర్, భాస్కర్, శ్రీనివాస్, సత్యనారాయణ ఉన్నారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు



• అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి

సాదాబైనామాల పరిష్కారం ఎప్పుడో?



ప్రజావాణిలో విన్నవిస్తున్నరైతులు (ఫైల్)

• జిల్లాలో 25వేల 365 దరఖాస్తుల పెండింగ్ • ప్రభుత్వ పథకాల లబ్ధిపొందక రైతుల ఆవేదన • కొత్త ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురుచూపులు

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 24: సాదాబైనామాల భూములను కొనుగోలు చేసిన రైతులకు చట్టబద్ధత కల్పించేందుకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినా క్షేత్రస్థాయిలో అవి పరిష్కారం కాలేదు. గ్రామీణ ప్రాంతాల్లో సాదాబైనామాల ద్వారా క్రయవిక్రయాలు జరిపిన వ్యవసాయ భూములకు హక్కులు కల్పించే విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా కేవలం కాగితాలపైనే రాసుకోవడం ద్వారా గతంలో వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు జరిగేవి. 2020లో గత ప్రభుత్వం రైతుల నుంచి సాదాబైనామా ధరఖాస్తులను స్వీకరించింది. గత ప్రభుత్వం 2020 అక్టోబర్ 30నుంచి నవంబర్ 10వరకు ధరఖాస్తులను స్వీకరించింది. జిల్లాలో 25వేల 365మంది రైతులు సాదాబైనామా కింద దరఖాస్తులు చేసుకున్నారు. ఈ విషయంలో న్యాయపరమైన ఇబ్బందులు రాగా ప్రభుత్వం వాటిని పెండింగ్‌లో పెట్టింది. జిల్లా కలెక్టర్లు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి పరిశీలించి వాటి పరిష్కారానికి సిఫారసు చేస్తేనే తాహశీల్దార్లు 13-బి సర్టిఫికేట్ జారీ చేయాలనే నిబంధన కొత్త రెవెన్యూ చట్టంలో చేర్చడంతో కలెక్టర్లు పని భారం వల్ల గ్రామాలకు వెళ్లి సాదాబైనామాలను పరిష్కరించే పరిస్థితి లేకపోవడం, గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా తీసివేయడంతో సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉండిపోయాయి. కోర్టు సైతం సాదాబైనామాలను పరిష్కరించాలని పాత రెవెన్యూ చట్టం ప్రకారం ఫీజు కట్టించుకుని తాహశీల్దార్ల ద్వారా క్రమబద్ధీకరణ కోసం 13-బీ సర్టిఫికెట్ జారీ చేయాలని భూ చట్టాల నిపుణులు చెబుతున్న గత ప్రభుత్వం ఈ అంశాన్ని పెండింగ్‌లో పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 7లక్షలకు పైగా దరఖాస్తులు సాదాబైనామాలు పెండింగ్‌లో ఉన్నాయి. అసెంబ్లీలో చట్టసవరణ చేయడం ద్వారా లేదా ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఈ సమస్యకు పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయి.గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా నీర్వీర్యం చేసినా దృష్ట్యా కొత్తగా ధరణి తీసుకరావడం ద్వారా అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొత్తప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

• జిల్లాలో 25వేల 365సాదాబైనామా దరఖాస్తులు


గతంలో కేవలం బాండ్ పేపర్ల ద్వారా, వైట్‌పేపర్ల ద్వారా భూముల క్రయవిక్రయాలు జరిపిన వేలాది మంది రైతులు సాదాబైనామా కింద ధరఖాస్తులు చేసుకున్నారు. జిల్లాలో 25వేల 365సాదాబైనామాలు పెండింగ్‌లో ఉండగా ఇంకా అనేకమంది రైతులు భూముల సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. ప్రతీ సోమవారం మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాలకు వందలాది దరఖాస్తులు భూసమస్యలపైనే వస్తున్నాయంటే జిల్లాలో పరిష్కారం కాని ఎన్నో భూసమస్యలు ఉన్నాయని చెప్పడానికి నిదర్శనంగా చెప్పవచ్చు. గతంలో మీ సేవల ద్వారా ప్రభుత్వ సాదాబైనామాల ధరఖాస్తులు స్వీకరించి వాటికి డబ్బులు కూడా కట్టించుకుంది. కాని ప్రభుత్వం వాటిని పెండింగ్‌లో పెట్టడంతో సమస్యల పరిష్కారం ఇంకా కాలేదు.

• ప్రభుత్వ పథకాలు రాక రైతుల ఇబ్బందులు

2014 జూన్2 లోపు తెల్లకాగితంపై భూములను కొనుగోలు చేసిన వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని గత ప్రభుత్వం 2020అక్టోబరులో ధరఖాస్తులను స్వీకరించింది. కాని ఇప్పటికి సాదాబైనామాల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో ఆ భూములపై రైతులు హక్కులను పొందలేక పోతున్నారు. దీంతో ఇతర రైతుల వలే రైతుబంధు, రైతుబీమా వంటి ప్రభుత్వ పథకాలతో పాటు బ్యాంకుల నుంచి రుణాలు రాక రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సాదాబైనామాలకు సంబంధించి నిబంధనలను సడలిస్తే తప్ప వాటికి పరిష్కారం అయ్యే అవకాశం లేదు. ఫారం-10ద్వారా రైతులు ధరఖాస్తులు చేసుకోగా వాటిని పరిశీలించి తాహశీల్దార్లు 13-బి సర్టిఫికేట్ ఇవ్వాల్సింది ఉంటుంది. ఆ తర్వాత 1-బిలో నమోదు చేసి రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకం ఇస్తేనే రైతులకు ఆభూములపై హక్కు వస్తుంది. ఈ ప్రక్రియలన్ని ప్రస్తుతం బయోమెట్రిక్ విధానం ద్వారా అమలు జరుగుతుండగా చాల మంది రైతులు వృద్ధులు ఉన్నారు. వీరి వేలి ముద్రలు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సిబ్బంది చొరవ చూపి సాదాబైనామాలతో పాటు ధరణి సమస్యలను పరిష్కరిస్తేనే రైతులకు లబ్ధి జరిగే అవకాశం ఉంటుంది.

ఇంటర్ పరీక్షల నిర్వహణపై గందరగోళం

• సీనియర్లను కాదని జూనియర్లకు విధులు
• మాస్ కాపీయింగ్ చేసేందుకు ప్రైవేటు యాజమాన్యాల ఎత్తులు
• చక్రం తిప్పిన ప్రైవేటు కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు





నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 24: ఇంటర్‌మీడియట్ పరీక్షల్లో జోరుగా మాస్ కాపీయింగ్ చేసేందుకు జిల్లాలోని కార్పోరేట్, ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు తమ ప్రయత్నాలను మొదలు పెట్టాయి. ఈనెల 29నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల్లో ఎలాగైనసరే మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించేందుకు కొన్ని కళాశాలలు అడ్డదారులకు సిద్ధమవుతున్నాయి. ఇంటర్మీడియట్ అధికారులను మచ్చిక చేసుకుని తమకు అనుకూలమైన సెంటర్లలో ఇన్విజిలేటర్లను తమకు అనుకూలంగా ఉన్నవారిని నియమించుకుని, సీఎస్‌డివోలను సైతం అనుకూలమైన వారిని నియమించుకునేందుకు ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు అక్రమాలకు తెరలేపుతున్నాయి. ఇప్పటికే ఇన్విజిలేటర్లకు మందుపార్టీలు ప్రారంభం కాగా మరి కొంత మంది ఇన్విజిలేటర్లను తమకు అనుకూలంగా ఉన్నవారిని డ్యూటీలు వేయించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోతంది. ఈ వ్యవహారంలో నగరంలోని ఆర్యనగర్‌లో గల ఓ ప్రైవేటు కళాశాల యజమాని, ప్రైవేటు కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు కీలక పాత్ర పోషించి చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. ఏకంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని ప్రలోభాలకు గురి చేసి ఈ తతంగాన్ని నడిపినట్లు విమర్శలు వస్తున్నా యి. ఇటీవల విడుదల అయిన జెఈఈమెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు రాని కొన్ని కార్పోరేట్ యాజమాన్యాలు, ప్రైవేటు కళాశాలల్లో ఇంటర్ పరీక్షల్లో స్టేట్‌ర్యాంకులు సాధించి అడ్మిషన్లు పొందాలని కుట్రలో భాగంగా ఇంటర్ పరీక్షల్లో మాస్‌కాపియింగ్‌కు రంగం సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది.

• రూరల్ ప్రాంతాల్లో జోరుగా మాస్ కాపీయింగ్‌కు ప్రణాళికలు

అర్బన్ ప్రాంతాల్లో కాకుండా రూరల్ ప్రాంతాల్లో ఇంటర్ పరీక్షల్లో జోరుగా మాస్‌కాపియింగ్ చేసేందుకు ప్రైవేటు కళాశాలల యజామాన్యాలు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మాస్ కాపీయింగ్ కోసం ఇన్విజిలేటర్లు విద్యార్థుల నుంచి ఒక్కో విద్యార్థికి ఐదువేల నుంచి పదివేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. 80శాతంకు పైగా మార్కులు తెప్పిస్తామని ప్రభుత్వ కళాశాలల సెంటర్ల బాధ్యులకు విందులు, వినోదాలు ఎరచూపుతూ పరీక్షల్లో సహకరిస్తే పరీక్షల అనంతరం గోవా టూర్లకు తీసుకెళ్లామంటూ బేరాలు కుదుర్చుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులుసైతం ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు చెప్పిన వారికే డ్యూటీలు వేస్తుండడంతో ఈ ఆరోపణలకు బలం చేకూరుతుంది. ఇటీవల జేఈఈమెయిన్స్‌లో జిల్లాలోని ఒకటి,రెండు కళాశాలలు మినహా మిగత కళాశాలలకు ర్యాంకులు రాలేదు. దీంతో ఈ ప్రభావం వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లపై పడే అవకాశం ఉన్నందున ఎలాగైన ఇంటర్‌పరీక్షల్లో మంచి మార్కులు సాధించి అడ్మిషన్లు పొందవచ్చని కుట్రలకు ప్రైవేటు కళాశాలలు తెరలేపాయి.

• సీనియర్లను కాదని జూనియర్లకు డ్యూటీలు

మరో ఐదు రోజుల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నండడంతో ఇన్విజిలేటర్ల నియామకంలో భారీగా అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. ఇంటర్‌బోర్డు ఇన్విజిలేటర్లను నియమించడం ఆనవాయితీగా వస్తుంది. ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న లెక్చరర్లను ఇన్విజిలేటర్లుగా నియమించాలి. వారు సరిపోకపోతే ప్రభుత్వ టీచర్లను నియమిస్తారు. కాని ఎన్నో ఏళ్లుగా పరీక్షల విధులు నిర్వహిస్తున్న సీనియర్ లెక్చరర్లను కాదని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు సిఫారసు చేసిన జూనియర్ లెక్చరర్లకు ఇన్విజిలేటర్ల డ్యూటీలు వేయడం విమర్శలకు తావిస్తోంది. ప్రైవేటు కళాశాలల యాజమాన్యల సంఘం అధ్యక్షుడు చెప్పిన వారికే డ్యూటీలు వేస్తుండడంతో సీనీయర్లు మండిపోతున్నారు.ఇన్విజిలేటర్లతో పాటు సీఎస్‌డీవోల డ్యూటీలు రాత్రికి రాత్రే మారినట్లు తెలుస్తోంది. నగరంలోని ఓ ఒకేషనల్ కళాశాలకు డ్యూటీ వేసిన సీఎస్‌ను శుక్రవారం రాత్రి మార్చివేసి ఇంకోకరికి సీఎస్‌గా నియమించారు. ఇలా రాత్రికి రాత్రే డ్యూటీలు మారిపోతుండడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల జరిగిన ప్రాక్టికల్ పరీక్షల్లోనూ ఇంటర్మీడియట్ అధికారులు భారీగా వసూళ్లకు పాటుపడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై గతంలో ఇంటర్‌పరీక్షల పట్ల కఠినంగా వ్యవహరించిన మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్లు వెంటనే స్పందించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

పౌరహక్కులకు భంగం కలిగించొద్దు

• జిల్లా న్యాయాధికారిణి సునీత కుంచాల



మాట్లాడుతున్న న్యాయాధికారిణి సునీత

నిజామాబాద్‌లీగల్, ఫిబ్రవరి24: చట్టపరిధిలో పనిచేస్తే గ్రామాభివృద్ధి కమిటీలకు సహకారం ఉంటుందని, గ్రామాభివృద్ధి పేరిట పౌర హక్కులకు భంగం కలిగించొద్దని శనివారం న్యాయసేవాసంస్థ జిల్లా కోర్టులో నిర్వహించిన గ్రామఅభివృద్ధి కమిటీల సమావేశంలో న్యాయ సేవ సంస్థ చైర్‌పర్సన్, జిల్లా న్యాయాధికారిణి సునీత కుంచాల ప్రసంగించారు. చట్ట హక్కులు బాధ్యతలను పౌరులకు సమానత్వాన్ని కలిగించేలా ఉండాలని, వీటిపై గ్రామ అభివృద్ధికి కమిటీల తోడ్పాటు ఏర్పడుతుందని తెలిపారు. కొందరు అభివృద్ధి పేరిట సామాన్య పౌరున్ని నిమిత్తం పలురకాలుగా సాంఘీక దు రాచారాలకు పాటుపడుతున్నారని, ఇవి చట్టం దృష్టిలో నేరమని అన్నారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ మాట్లాడుతూ వీడీసీ పేరులోనే అభివృద్ధి అనే పదం ఉన్నదని అభివృద్ధి అనే పదాన్ని వాడుకుని పౌరులకు ఎనలేని సమస్యలను సృష్టించడం న్యాయం కాదని అన్నారు. ప్రతీ ఒక్క కమిటీ సభ్యులు పౌరహక్కులను గౌరవించాలని సూచించారు. అనంతరం న్యాయసేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి పి.పద్మావతి మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి కమిటీల సభ్యులు, పోలీస్ అధికారులు, న్యాయసేవా సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి24: గ్రూప్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజగంగారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ నిజామాబాద్ (నాందేవ్‌వాడ)లో గ్రూప్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణను ఇస్తున్నట్టు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాజగంగారాం తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అభ్యర్థులకు నాందేవ్‌వాడ (ఎస్సీ బాలుర హాస్టల్), తెలంగాణ స్టేట్ ఎస్సీ స్టడీ సర్కిల్ (టీఎస్ఎస్ సీఎస్‌సీ నిజామాబాద్)లో ఐదు నెలల పాటు రాష్ట్ర ఉద్యోగ, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, ఎస్ఎఫ్‌పీ అర్హత పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ శిబిరంలో చేరడానికి వచ్చేనెల 6వ తేదీలోపు రిజిష్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ అభివృద్ధి అధికారి శశికళ, తెలంగాణ స్టేట్ ఎస్సీ స్టడీ సర్కిట్ నిజామాబాద్ డైరెక్టర్ నరహరి తెలిపారు. గ్రూప్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ శిబిరంలో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ అభ్యర్థులకు వచ్చేనెల 10న ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా వంది మంది అభ్యర్థులను ఎంపిక చేపడుతున్నామని తెలిపారు.

చిన్నమావందిలో రక్తదాన శిబిరం

● తెలంగాణ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

బోధన్ రూరల్, ఫిబ్రవరి 24: రక్తదానం ఆపదలో ఉన్న వారి ప్రాణా లను కాపాడుతోందని తెలంగాణ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం బోధన్ మండలంలోని చిన్నమావంది గ్రామంలో బోధన్ ఉషోదయ కళాశాల ఆధ్వర్యంలో వేసవికాలం ఎన్ఎస్ఎస్ యూనిట్ ముగింపు సంద ర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తదానికి గ్రామస్థులు, యువకులు స్వచ్ఛందంగా హాజర య్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ కళా శాల విద్యార్థులు మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలని, అప్పుడే సమాజం, కుటుంబ పట్ల బాధ్యత కలిగి ఉంటుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక, అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ఈకార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శ్రీకాంత్,ప్రశాంత్, ప్రధానా చార్యు లు స్వర్ణకుమారి, మాజీ సర్పంచ్ సాయి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు, కళా శాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి : ఎంపీడీవో



కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

ధర్పల్లి ఫిబ్రవరి24: ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఎంపీడీవో బాలకృష్ణ ఆదేశించారు. శని వారం మండలంలోని దనంబండతాండాలో జరుగుతున్న ఉపాధి హామీ పను లను ఆయన పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం నర్సరీలను ఆయన తనిఖీ చేశారు.హరితహరానికి నర్సరీలను సిద్ధం చేయాలన్నారు. వేసవికాలంలో మొక్కలను రక్షించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని, అదే సమయం లో కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా. ధ్యాయ సిబ్బంది, కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజుబకాయిలను చెల్లించాలి

కామారెడ్డిటౌన్,ఫిబ్రవరి 24:తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 3 సంవత్సరాలకు సంబంధించిన ఇంజనీరింగ్, డిగ్రీ,బీఎడ్ కళాశాలలకు చెందిన రూ.5500కోట్ల పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్రఅధ్యక్షుడు రవీందర్, ప్రధానకార్యదర్శి బాలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు తీరని అ న్యాయం జరిగిందని బంగారు తెలంగాణ పేరుతో పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించకుండా విద్యార్థులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసినందుకు తగిన మూల్యాన్ని చెల్లించుకోవడం జరిగిందని అన్నారు. నూ తనప్రభుత్వమైన బకాయిలను త్వరగా విడుదల చేయాలని కోరుతున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో నాయకులురాజీరెడ్డి, అంజలరెడ్డి, మనోహర్‌పటేల్, మహిపాల్‌రెడ్డి, యూసఫ్‌బిన్‌అబుద్, రాజు,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆటలతో మానసికోల్లాసం

బీబీపేట, ఫిబ్రవరి 24: బీబీపేట మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను జడ్పీవైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో మానసిక ఉల్లాసంతో పాటు చదువుపై శ్రద్ధ పెరుగు తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ నాగరాజుగౌడ్, ప్రసాద్, పీటీ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి కార్మికుల వేతనాలు చెల్లించండి

బాన్సువాడటౌన్ , ఫిబ్రవరి 24: బాన్సువాడ ప్రభుత్వ ఏరియాస్పత్రి , ఎం సీహెచ్‌లో పనిచేస్తున్న కార్మికులకు 4 నెలల వేతనాలు చెల్లించండి మహాప్ర భో అంటూ ఆస్పత్రి ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్‌రాములు మాట్లాడు తూ వీరభద్ర ఎంటర్‌ప్రైజెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ గత నెలలుగా శానిటేషన్, పేషెంట్‌కేర్ , సెక్యూరిటీలకు వేతనాలు చెల్లించడం లేదన్నారు. కుటుంబపో షణ భారంగా మారుతోందన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ స్పందించి కా ర్మికులకు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ నుంచి జీతాలు చెల్లించేలా చర్యలు తీసు కోవాలని , లేదా కాంట్రాక్టర్ వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆ యన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 27 నుంచి ఆస్పత్రిలో పనులు బంద్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక , సురేఖ , రాజు , భారతి , సంగీత , కవిత , లక్ష్మీ , ధనుంజయ్ తదితరులున్నారు.

తాగునీటి సమస్యలపై సమీక్ష

బీర్కూర్, ఫిబ్రవరి 24:బీర్కూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం తాగునీటి సమస్యలపై ఎంపీ డీవో భారతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్‌లు, గ్రామ పంచాయితీ కార్యద ర్శు లతో సమీక్షించారు. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్త కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి సమావేశంలో చర్చించారు. మండల గ్రామాలో ఎంత మేరకు నీటి సమస్య ఉందో?ఎంత మేర ఖర్చు అవు తుందనే వివరాలను కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించేం దుకు ప్రతిపాదనలను తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తా మని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, ఎంపీవో అర్చన, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి24: మండలంలోని గగ్గుపల్లి గ్రామశివారులో ఆర్థిక ఇబ్బందులతో శనివారం మండలంలోని ఇస్సాపల్లి గ్రామానికి చెందిన నవీన్ (32) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గతఏడు నెలల క్రితం దుబాయికి వెళ్లితిరిగి రావడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో మనస్థాపం గురైన నవీన్ శుక్రవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుం బ సభ్యు లు గాలించగా గగ్గుపల్లి గ్రామశివారులో లబ్బర్ తూం వద్ద చెట్టుకు ఉరేసు కొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో కుటుంబసభ్యులు పోలీసులకు సమా చారం అందించగా సంఘటన స్థలా న్ని ఎస్సై అశోక్ చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

వాహనాలపై కేసు నమోదు

ఆర్మూర్‌టౌన్,ఫిబ్రవరి24:మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తాలో శివరాం మృతి చెందడానికి కారణమైన కారు, టిప్పర్ వాహనాలపై కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌హెచ్‌వో రవికుమార్ తెలిపారు. గురు వారం మామిడిపల్లి చౌరస్తాలో శివరాం డబ్బులను యాచిస్తూ కారుకు అడు తగలడంతో కారులో ప్రయాణిస్తున్న మెండోర మండల కార్యాలయంలో పని చేస్తున్న ఆ ఉద్యోగి కోపంతో కారును ఆపి శివరాంను కాలుతో తన్నగా ఆ పక్కన నుంచి వెళ్తున్న టిప్పర్ వెనుక టైర్ కింద పడి శివరాం అక్కడికక్కడే మృతి చెందినట్టు సీసీ ఫుటేజీ, సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

యువత మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

కామారెడ్డిటౌన్,ఫిబ్రవరి 24:యువత మాదకద్రవ్యాలను బానిసలు కావద్దని ఆర్ఎస్ఎస్ ప్రాంత సహపర్యావరణ ప్రముఖ్ మునీశ్వర్ తెలిపారు.శనివారం ఆర్‌కే డిగ్రీ కళాశాలలో స్టూడెంట్స్ ఫర్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశఅభ్యున్నతికి కృషిచేయా ల్సినటువంటి యువత మద్యానికి,మాదక ద్రవ్యాలకు బానిసలై రోడ్లమీద పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఏబీవీపీనాయకులు చరణ్, ఖలీల్, ప్రత్యూష,అల్తాఫ్, మనస, భూపతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసింది

● అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

బోధన్ రూరల్, ఫిబ్రవరి 24: చెరకు పంటను పండిస్తున్న రైతాంగా నికి, చక్కెరను ఉత్పత్తి చేసే పరిశ్రమలను నష్టాల పాలు చేసేవిధంగా కేంద్రం అనుసరిస్తున్న అంతర్జాతీయ మార్కెట్ విధానాలపై ఐక్య ఉద్యమాన్ని చేపడతామని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ అన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని శని వారం పరిశీలించడానికి వచ్చిన కేబినెట్ సబ్ కమిటీకి వామపక్ష పార్టీల తరపున వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వి.ప్రభాకర్ మాట్లా డుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్రం ఏర్పడితే ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ రంగంలో నడిపిస్తామని హామీ ఇచ్చిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కవిత ఫ్యాక్టరీ ఆస్తులను కాజేయడానికి, తానే ఫ్యాక్టరీని నడుపుకోవడానికి కుట్రలు పన్ని నడిచే ఫ్యాక్టరీని బందు చేయించిందన్నారు. ఫ్యాక్టరీలో గల యంత్రాలను గోకరాజు గంగరాజు తరలించుకు పోయారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో రైతుల, ప్రజల, కార్మికుల అభిప్రాయాలను గౌరవించే విధంగా పాలన కొనసాగాలని అభిప్రాయ పడ్డారు. వినతి పత్రం అందిం చిన వారిలో వామపక్ష నాయకులు బి.మల్లేష్, పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, శంకర్ గౌడ్,యేషాల గంగాధర్, గోపి, వరదయ్య, పోశెట్టి తది తరులు ఉన్నారు.

● కార్మికులకు రావలసిన వేతన బకాయిలు చెల్లించాలి

బోధన్‌రూరల్: నిజాంషుగర్ ఫ్యాక్టరీ లేఆఫ్ (మూసివేసిన) అయిన నాటి నుంచి కార్మికులకు రావాలసిన వేతన బకాయిలు చెల్లించాలని కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కార్మిక సంఘాల నాయకులు శనివారం మంత్రికి వినతి పత్రం అందించారు. ఈ సంద ర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఉపేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిజాంషుగర్ ఫ్యాక్టరీని పునరుద్దరించి కార్మికులను ఆదుకోవా లని కోరారు. గతప్రభుత్వం అక్రమంగా ఫ్యాక్టరీని లేఆఫ్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు బాలకృష్ణ, నాగేశ్వర్ రావు, శ్రీధర్, భాస్కర్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



సీతారాముల వనవిహారంలో పూజలు చేస్తున్న భక్తులు

డిచ్‌పల్లి,ఫిబ్రవరి24:ఉమ్మడిజిల్లాలోనే ప్రసిద్ది చెందిన ఖిల్లా రామా లయం బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతు న్నాయి. శని వారం సీతారామచంద్రులకు వేదపండితులు చక్రతీర్థం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీతరాముల స్వాములు వనవిహారం చేశా రు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దేవతమూర్తులను ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చక్రతీర్థం వల్ల ఆలయ నిర్వా హకులు గరుడ సేవ, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలను నిర్వహిం చారు. జిల్లాల నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలి రావ డంతో భక్తులకు ఎలాం టి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వా హకులు అన్ని ఏర్పాట్లు చేశా రు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. జాతరలో తినుబండరాలు, ఆట వస్తువులు భారీగా వెలిశాయి. ఈకార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జంగం శాంతయ్య, ఆలయకమిటీ స భ్యులు నర్సారెడ్డి, పోశెట్టి, మాధురి, విజయేందర్, మాజీసర్పంచ్ రాధా కృష్ణరెడ్డి, సుదర్శన్, దాసు, జైపాల్, వీడీసీసభ్యులు సాయిలు, గ్రామ స్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో ఘనంగా వీర బ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం



స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 24: మండల కేంద్రం శివారులోని శ్రీగిరి గుట్టపై సతీసమేతంగా కొలువుదీరిన కాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతు లూరి వీర బ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం శనివారం ఉదయం అత్యంత భక్తి శ్రద్ధలతో కనులపండువగా నిర్వహించారు.గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యంలో ఆలయ అర్చకులు నూనె అనిల్ శర్మ బ్రహ్మగారి మఠం నుంచి వచ్చిన పూజారుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజ, స్వామివారి కల్యాణోత్సవకార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చారణల మధ్య ఘ నంగా నిర్వహించారు. గ్రామస్థులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్ర జలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కల్యాణన్ని కనులార తిలకించారు.భక్తులు స్వామివారికి కట్నకానుకలు సమర్పించుకున్నారు.వీడీసీ అధ్యక్షుడు అంగిరేకుల మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు గండికోట సాయిరాం, కార్యదర్శి అంకిత్ ,కోశాధికారి కుమ్మరి భూమేశ్వర్, దంప తులు వీడీసీసభ్యులు స్వామి వారికి పట్టువ స్త్రాలను సమర్పించారు. ప్రత్యేక పూజా కల్యా ణోత్సవంలో పాల్గొన్నారు.అనంతరం గుట్టపై జాతరా నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భీమ్‌గల్ సీఐ శ్రీనివా సులు ప్రారంభించగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జాతరా సందర్భంగా భక్తుల సౌక ర్యార్థం వీడీసీ సభ్యులు తాగునీరు తదితర ఏర్పాట్లు చేశారు.స్వామివారి కల్యాణోత్సవ, అన్నదాన కార్యక్రమాల్లో గ్రామ మాజీసర్పంచ్ గడ్డం స్వామి, మాజీ ఉపసర్పంచ్ గంగారాం, ఎం పీటీసీ మైలారం సుధాకర్,గ్రామస్థులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. రాత్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం నుంచి స్వామివారి రథోత్స ఊరేగిం పు ఘనంగా నిర్వహించారు.

సుస్థిర పాలన అంటే రైతులను కాల్చి చంపడమా ?



మామిడిపల్లిలో నిరసన చేపడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి24: ప్రధాని మోదీ సుస్థిరపాలన అంటే రైతులను కాల్చి చంపడమా? కార్మికుల ఉపాధి కొల్లగొట్టడమా? అని ఐ ఎఫ్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శిదాసు ప్రశ్నించారు. శనివారం మున్సి పల్ పరిధిలోని మామిడిపల్లిలో కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భా గంగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ రైతులను కాల్చి చంపిన కేంద్ర ప్రభు త్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.నల్ల డబ్బుల ను వెలికి తీసి పేదల జన్‌ధన్ ఖాతాలో వేసి ప్రజల కొనుగోలు శక్తి పెంచుతామని హామీఇచ్చి బీజేపీనేతలు నేడు ప్రజాసంపదను ఆదాని, అంబానీలకు దోచిపెట్టడానికి రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అలంబిస్తున్నాని విమర్శించారు. పోలీసు కాల్పుల్లో మృతి చెందిన రైతు శుభకరణ్‌సింగ్ కుటుంబానికి రూ.కోటిఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో ఐఎఫ్‌టీయూ జిల్లాఉపాధ్యక్షుడు ఖాజామోయినోద్దిన్, మద్దూం పటేల్,వర్దారెడ్డి,పాషా, సాయన్న, రవి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: దేశంలో ప్రధాని నరేంద్రమోదీ రైతు వ్యతిరేక విధానా లను అవలంబిస్తోందని, న్యాయమైన డిమాండ్ కోసం రైతులు చేస్తున్న వారిపై బుల్లెట్ల వర్షం కురిపిస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి తీరుకు నిరస నగా డిచ్‌పల్లిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్ మాట్లాడుతూ యువ రైతు బుల్లెట్ల వర్షంతో ప్రాణాలు కోల్పోవడం దారుణమన్నారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న వారిపై కాల్పులు జరపడం తగదన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ పార్టీ కార్య దర్శి మురళీ, గంగాధర్, మోహన్, సాయిబాబా, మారుతి, సాగర్, సా యిలు, తదితరులు పాల్గొన్నారు

మహిళలు చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయాధికారి సుధాకర్

తాడ్వాయి,ఫిబ్రవరి 24:మహిళలు చట్టాలపై అవగాహన ఏర్పరు చుకోవాలని జిల్లా ప్రథమశ్రేణి న్యాయాధికారి సుధాకర్ తెలి పారు. శనివారం మండల కేంద్రంలోని సమాఖ్యభవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు ఎలాంటి ఇబ్బం దులు పడుతున్న చట్టాలను ఉపయోగించుకోవాలని సూచిం చారు. మహిళ సంఘాలు బలోపేతం కావాలని, మహిళలు లక్షాధి కారు లు కావాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్‌పతి దీదీపథ కాన్ని ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్‌లీగల్ అడ్వైజర్ రమేష్‌చంద్, డిప్యూటీలీగల్ అడ్వైజర్ మోహన్‌రావు, మండల సమాఖ్య అధ్యక్షురా లు యశోద తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు వ్యక్తుల అరెస్టు

సిరికొండ ఫిబ్రవరి 24: సిరికొండ మండలం కొండాపూర్ గ్రామా నికి చెందిన ఏడుగురు వ్యక్తులను శనివారం అరెస్టు రిమాండ్‌కు త రలించినట్లు ఎస్సై రమేష్ చెప్పారు. సిరికొండ ఎస్సై చెప్పిన వివరా లు ఇలా ఉన్నాయి. కొండాపూర్ గ్రామానికి చెందిన పొడేండ్ల ల క్ష్మి(45) ఈ నెల 29న రాత్రి చెరువులో దూకి ఆత్మహత్యా చేసుకున్న సంఘటన పాఠకులకు తెలిసిన విషయమే,ఆమె చనిపోయే ముందు తన సెల్ ఫోన్‌లో వాయిస్ రికార్డు చేసుకుని మరణించినట్లు బయ ట పడింది. హాస్టల్లో ఉండి చదువుకుంటున్న 14 ఏళ్ల కుమారుడు కార్తిక్ వచ్చిన ఫోన్ చూస్తే వాయిస్ రికార్డు ఉందని, అందులో ఏడు గురి పేర్లు ఉన్నాయని, మాఅత్త చనిపోయినప్పుడు ఏడుగురు చీవా ట్లు పెట్టడం వల్లె తాను చనిపోతున్నట్లు లక్ష్మి వాయిస్ రికార్డుల పేర్కొన్నట్లు ఎస్సై రమేష్ వివరించారు. లక్ష్మిచనిపోయిన రోజు ఆమె అన్న చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పా రు. వాయిస్ రికార్డు ఆధారాలు లభించిన తర్వాత పొడేండ్ల చిన్న రా జన్న, పొడేండ్ల పెంటయ్య, పొడేండ్ల రమేష్,బొడ్డురాములు, బొడ్డు బాల గంగాధర్,గున్నాల చంద్రయ్య,సుబ్బు మేస్త్రీపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఏడుగురిని శనివారం అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించినట్లు ఎస్సై రమేష్ చెప్పారు.

ముగిసిన పెద్దమ్మతల్లి బ్రహ్మోత్సవాలు

నందిపేట, ఫిబ్రవరి24: మండలంలోని పెద్ద మ్మతల్లి ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పెద్దమ్మతల్లి ఉత్సవాలు శని వారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బో నాల కమిటీ ఊరేగింపు, పూర్ణహుతి, అన్నదానం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగి రాములు మహరాజ్ ప్రత్యేక పూజలు, అభిషేకలు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు.

ఘనంగా బంగారు వెంకన్న జాతర

ముప్కాల్, ఫిబ్రవరి24: మండలంలోని వెంచిర్యాల్ గ్రామంలో శని వారం బంగారు వెంకటేశ్వరస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. 19వ ఆలయ వార్షికోత్సవ సందర్భంగా స్వామివారికి కళ్యాణోత్సవం, రథోత్సవం జరిపారు. ఉత్సవమూర్తులకు వేదపండితులు అభిషేకాలు, అర్చనలు, చక్రసాన్నం చేయించారు. స్వామివారి జాతరకు మండలం లోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మామిడిపల్లిలో ఘనంగా మల్లన్న జాతర

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి24: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో వీడీసీ ఆధ్వర్యంలో శనివారం మల్లన్నస్వామి జాతర ఘనంగా నిర్వ హించారు.ఉదయం మల్లన్నస్వామి కళ్యాణం,నాగవెల్లి, రథోత్సవ కార్య క్రమం న్విహించారు. రథాన్ని(షిడే)ను ఆలయం చుట్టు ప్రదక్షిణ చుట్టు తిప్పారు. భక్తులు మల్లన్నస్వామికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరంభోజనాలు చేశారు.ఈకార్యక్రమంలో వీడీసీ సభ్యులు, వివిధ కులసంఘాల సభ్యులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

● మంథనిలో రంగనాయుకుల స్వామి జాతర

ఆర్మూర్ మండలం మంథని గ్రామ శివారులోని శ్రీరంగనా యకుల స్వామి ఆలయంలో ఘనంగా జాతర నిర్వహించారు. ప్రత్యే క పూజలు, స్వామివారి కళ్యాణం, రథోత్సవం, అన్నదాన కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడీసీసభ్యులు, గ్రామ స్థులు,మహి ళలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ, ముప్కాల్ మండలాల గ్రామాలలో శనివా రం మల్లన్నస్వామి జాతర ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిం చారు. బాల్కొండలో సంతమల్లన్న, బోదేపల్లి గ్రామంలో కత్తుల మల్ల న్న, నాగాపూర్, బస్సాపూర్, ముప్కాల్ గ్రామాల్లో మల్లన్నస్వామి జా తర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామా భివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ముల్లంగిలో సంకర జాతి ఆవులకు టీకాలు



ముల్లంగిలో ఆవులకు టీకాలకు వేస్తున్న దృశ్యం

మాక్లూర్,ఫిబ్రవరి24: మండలంలోని ముల్లంగి గ్రామంలో పశు సంవ ర్థక శాఖ ఆధ్వర్యంలో శనివారం సంకరజాతి ఆవులకు టీకాలు వేశామని డాక్టర్ కిరణ్‌దేశ్‌పాండే తెలిపారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఈ టీకా లు వేస్తున్నామని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్విని యో గం చేసు కోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 24పశువులకు టీ కాలు వేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా, మనీషా, వనిత, గంగాజమున, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌లో పాడైన బ్రేకర్‌కు మరమ్మతులు

● మూడు గంటల సమయంలో

పలుమార్లు విద్యుత్ కట్ అనే వార్తకు స్పందించిన అధికారులు



మరమ్మత్తులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

దోమకొండ, ఫిబ్రవరి 24:మూడు గంటల స మయంలో పలుమార్లు విద్యుత్ కట్ అనే వార్త కు శనివారం అధికారులు, సిబ్బంది స్పందించా రు.ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్త కథనంతో సమ స్యను గుర్తించారు. దోమకొండ సబ్‌స్టేషన్‌లో ఎ ల్వీ -1 స్విచ్ గేర్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సం బంధించిన కేబుల్ షార్టు కావడం వల్ల విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఏర్పడిందని ఏఈ ప్ర దీప్ కుమార్ తెలిపారు. దానిని గుర్తించి వెంట నే పక్కనున్న మరో ఎల్వీ బ్రేకర్‌పై మిగతా ఫీడ ర్లను లోడు వేసి విద్యుత్ పునరుద్ధరించడం జరి గిందని తెలిపారు.కేబుల్ షార్టు కావడం వలన లింగుపల్లి. గొట్టిముక్కుల గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ప్రొటెక్షన్ సిబ్బంది పాడైన బ్రేకర్‌ను మర మ్మతులు చేసి పనిలో నిమగ్నమయ్యారని చెప్పారు. అదేవిధంగా మం డలంలోని గ్రామాల్లో తీగలకు చెట్ల కొమ్మలు తాకినచోటును గుర్తించి తొలగిస్తున్నామని తెలిపారు.

మద్దెపల్లిలో అటవీశాఖకు 30ఎకరాల భూమి అప్పగింత



మద్దెపల్లిలో అటవీశాఖ భూమిని పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్రకుమార్

నవీపేట,ఫిబ్రవరి24: మండలంలోని మద్దెపల్లిలో 30ఎకరాల రెవెన్యూ భూమిని శనివారం అటవీశాఖ అధికారులకు అప్పగించారు. హైదరాబా ద్ బాలానగర్ నుంచి భైంసా వరకు చేపడుతున్న 161జాతీయ రహదా రి విస్తరణలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో 30ఎకరాల అటవీ భూ మి రోడ్డు విస్తరణలో కోల్పోనుంది. దీనికి పరిహారంగా మండలంలోని మద్దెపల్లి శివారులో ఉన్న 30ఎకరాల రెవెన్యూ భూమిని అటవీశాఖఅధి కారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీవో రాజేం ద్రకుమార్, తహసీల్దార్ నారాయణ, ఆర్ఐ, ఆర్ అండ్ బీడీఈ ప్రవీణ్ రె డ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జహూర్, సర్వేయర్లు గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో పలువురి చేరిక

డిచ్‌పల్లి,ఫిబ్రవరి24:డిచ్‌పల్లి మండలంలోని గన్‌పూర్ గ్రామంలో చేతన్‌నగర్‌కాలనీకి చెందిన 40మంది బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయ కులు, కార్యకర్తలు శనివారం నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూప తిరెడ్డి సమక్షంలో చేరారు. ఈసందర్భంగా చేరిన వారికి కాంగ్రెస్ కం డువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేతన్‌నగర్‌కాలనీకి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే కాలనీని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్టీ అమృతపూర్ గంగాధర్, ధర్మగౌడ్, వాసుబాబు, వెంకటేష్, దావుద్, అలీ, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి చేరిన విండో చైర్మన్

పిట్లం, ఫిబ్రవరి 24: సహకార సంఘం చిల్లర్గి(పిట్లం) అధ్యక్షుడు ఓం టరి శపథంరెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరారు.శనివా రం ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావ్ బీఆర్ఎస్ విండో చైర్మన్ శపథంరెడ్డికి కాంగ్రెస్‌పార్టీ కండువాకప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో న్యాయవాదిరాంరెడ్డి,మండలఅధ్యక్షుడు హన్మండ్లు,క్రిష్టారెడ్డి, మోహన్‌రెడ్డి, సూరత్‌రెడ్డి, సాయిరెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం

నవీపేట,ఫిబ్రవరి24: మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో శని వారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. 9వ తరగతి చదివే విద్యార్థులకు పదవ తరగతి చదివే విద్యార్థులకు వీ డ్కోలు పార్టీ ఇచ్చారు.ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృ తిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మోడ ల్ పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.


కొలిప్యాక్‌లో లక్ష్మీనర్సింహస్వామి రథోత్సవం

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి24! మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో శని వా రం ఆనందగిరి లక్ష్మీనర్సింహస్వామి రథోత్సవాన్ని కన్నుల పండగగా నిర్వ హించారు. భక్తులు రథోత్సవాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. ఆది వారం స్వామివారి చక్రతీర్థం జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,వీడీసీలు, గ్రామస్థులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ బుద్ధవిహార్‌లో ఘనంగా మాసపౌర్ణమి

మోర్తాడ్, ఫిబ్రవరి24: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మోక్ష నంద బుద్ధ విహార్‌లో మాసపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహిం చా రు. విఖ్యాత బౌద్ధపండితులు బంతే దర్మరక్షిత దార్మిక ప్రవచనాలు చేశారు.ప్రవచనం అనంతరం భక్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్థులు, వివిధ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి ఎంపీపీ పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



టపాకాలు కాల్చిన బీఆర్ఎస్ నాయకులు

కోటగిరి,ఫిబ్రవరి24: బీఆర్ఎస్ పార్టీలో పదేళ్ల పాటు ఉన్నత పద వులు చేపట్టి కాంగ్రెస్ పార్టీలోకి కో టగిరి ఎంపీపీ చేరడంపై మండల బీ ఆర్ఎస్ అధ్యక్షుడు ఏజాజ్‌ఖాన్ ఘాటు విమర్శలు చేశారు.. కోటగిరి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నా యకులు శనివారం ఎంపీపీ పార్టీ మారడంపై బాణా సంచాలు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సం దర్భంగా మండల బీఆర్ఎస్ అధ్య క్షుడు ఏజాజ్‌ఖాన్ మాట్లాడుతూ వల్లెపల్లి శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీకి నమ్మక ద్రోహం చేశారని ఆరోపిం చారు.మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచా రం శ్రీనివాస్‌రెడ్డిని సంప్రదించకుం డా పార్టీ ఫిరాయింపులు చేయడం ఎంత వరకు సమంసజమని ప్ర శ్నించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నిక ల్లో పోచారం శ్రీనివాస్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిచారని గుర్తు చేశా రు. కొందరు స్వార్థపూరిత రాజకీ యాలతో బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేయాలని చూస్తున్నారని అలాంటి వారి ఆగడాలు సాగవన్నారు.నమ్మ క ద్రోహం చేసిన వారికి ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శంకర్ ప టేల్, మాజీ ఏఎంసీ చైర్మన్ గంగా ధర్, నాయకులు పత్తి లక్ష్మణ్, అని ల్, ఆనంద్, హన్మంతు, రాంబాబు, సాయిబాబా,సుదర్శన్‌పాల్గొన్నారు.


సమ్మక్క గద్దె వద్ద మొక్కులు సమర్పిస్తున్న భక్తులు


ఆర్టీసీ బస్సుల్లో తిరుగు ప్రయాణమైన భక్తులు


ఆర్టీసీ ప్రాంగణానికి వెళ్తున్న భక్తులు


జంపన్నవాగులో పుణ్యస్నానమాచరించి తల్లులకు మొక్కుతున్న భక్తులు

చివరి రోజూ.. అదే జోరు..

- చివరిరోజూ మేడారానికి పోటెత్తిన భక్తులు
- తల్లులను దర్శించుకున్న స్పీకర్
- ప్రశాంతంగా దేవతల వనప్రవేశం
- ముగిసిన నాలుగు రోజుల జాతర
- ఊపిరి పీల్చుకున్న అధికారులు


చిన్నారికి జంపన్న జలాలతో పుణ్యస్నానం..


తిరుగుప్రయాణంలో బై బై చెప్తున్న భక్తులు

మేడారం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మేడారం జాతరకు చివరి రోజు కూడా భక్తులు లక్షల సంఖ్యలో తరలివచ్చారు. శనివారం సాయంత్రం తల్లులు వన ప్రవేశం చేయనుండడంతో వనదేవతలను దర్శించుకునేందుకు రాష్ట్రంలోని నలు మూలల నుంచి, అదేవిధంగా పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి భక్తులు భారీ ఎత్తున చేరుకున్నారు. దీంతో క్యూలైన్లన్నీ కిటకిలాడాయి. గద్దెల ప్రాంగణం ఇసుకవేస్తే రాలనంతగా భక్తులతో కిక్కిరిసి పోయింది.

ప్రముఖుల రాక

మేడారానికి శనివారం కూడా ప్రముఖుల తాకిడి కొనసాగింది. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సమ్మక్క, సారలమ్మను దర్శించి మొక్కులు చెల్లించారు. హెలిక్యాప్టర్ ద్వారా మేడారానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ధనసరి అనసూయ స్వాగతం పలికారు. స్పీకర్ తొలుత తులాభారం ద్వారా ఎత్తుబంగారాన్ని సమర్పించారు. అనంతరం తల్లుల గద్దెల వద్దకు వెళ్లి పూజలు చేశారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ సైతం వనదేవతలను దర్శించుకున్నారు.

తల్లుల వనప్రవేశం

తల్లుల వనప్రవేశం ప్రశాంతంగా జరిగింది. శనివారం సాయంత్రం 5 గంటలకు సమ్మక్కను ప్రధాన పూజారి కొక్కెర క్రిష్ణయ్య చిలుకలగుట్టకు, సారలమ్మను కాక సారయ్య కన్నె పెల్లికి, అలాగే గోవిందరాజులను కొండాయి, పగిడిద్దరాజును పూనుగొండ్లకు తరలించారు. దీంతో మేడారం మహాజాతర ముగిసింది.

ధన్యవాదాలు తెలిపిన సీతక్క

జాతరను విజయవంతం చేయడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, వివిధ శాఖల అధికారులకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. జాతర ముగింపు సందర్భంగా శనివారం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. జాతర నిర్వహణకు అత్యధిక నిధులు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్, ఎస్పీ, ఇతరశాఖల అధికారులను అభినందించారు.

సంప్రదాయ ఊరేగింపు

సమ్మక్క, సారలమ్మ జాతర ముగుస్తుండడంతో చివరి రోజు శనివారం మేడారంలో ఆదివాసీలు సంప్రదాయ ఊరేగింపు నిర్వహించారు. వివిధ కోయ జాతుల వారు సుమారు 300 మంది సంప్రదాయ దుస్తులు ధరించి ఉదయం సమ్మక్క గద్దెల వద్దకు చేరుకున్నారు. ఆదివాసీ పద్ధతిలో పూజలు చేశారు. అక్కడి నుంచి డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్లు, కొమ్ముబూరలతో సంప్రదాయ నృత్యం చేస్తూ ముందుకు సాగారు. శివసత్తులు పూనకాలతో శిగాలూగారు.

ముగిసిన మహాజాతర

అంగరంగ వైభవంగా సాగిన మేడారం మహాజాతర శనివారం ముగిసింది. నలుగురు దేవతల వనప్రవేశంతో నాలుగు రోజుల సంరంభానికి తెరపడింది. భక్తులు తిరుగుబాట పట్టడంతో మేడారంలో గుడారాలన్నీ ఖాళీ అయ్యాయి. జన ఘోషతో హోరెత్తిన జాతర ప్రాంతం తిరిగి నిశ్శబ్దం ఒడిలోకి జారిపోయింది. 'రెండేళ్లకు మళ్లీ వస్తాం తల్లీ.. కరుణించు' అంటూ మొక్కుకుంటూ భావోద్వేగంతో స్వగ్రామాల బాట పట్టారు.


మేడారం వెళ్లే రహదారిపై బారులుదీరిన వాహనాలు


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఇందల్‌వాయి, ఫిబ్రవరి24: శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ 29వ వార్షికోత్సవ ఉత్సవాలను మండలంలోని చంద్రయన్‌పల్లి గ్రామంలో శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యనారయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం కుంకుమార్చనలు, అగ్నిప్రతిష్ఠ, పర్వదేవత హోమంలను నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. సాయంత్రం గ్రామంలోని ప్రధాన వీధుల్లో స్వాముల వారి విగ్రహాలను పల్లకీలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు శ్రీనివాస్, గ్రామస్థులున్నారు.

ఘనంగా లక్ష్మీవేంకటేశ్వర స్వామి రథోత్సవం

సిరికొండ, ఫిబ్రవరి24: మైలారం గ్రామంలో శనివారం నిర్వహించిన శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి రథోత్సవం భక్తుల ఆనందోత్సవాల మధ్య సాగింది. మూడు రోజుల పాటు జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భక్తులు శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హోమం, అర్చన బలిదానం తదితర కార్యక్రమాలను మూడు రోజులు పాటు ఆలాయ కమిటీ సభ్యులు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి మొక్కులు ముట్టజెప్పుకున్నారు. చివరిరోజు శనివారం నాడు భక్తుల కోసం అన్న సత్రాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆరు గంటలకు రథోత్సావాన్ని కన్నుల పండువగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెర్కిట్‌లో విజ్ఞానశాస్త్ర ప్రతిభ పరీక్ష

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి 24: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విజ్ఞానశాస్త్ర ప్రతిభ పరీక్ష పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థు లందరికి బహుమతులను అందజేశారు. జిల్లాస్థాయిలో రాజేశ్వరి (జడ్పీహెచ్ ఎస్, రావుట్ల), రితేష్ (జడ్పీహెచ్‌ఎస్, వేల్పూర్), తపస్వీ (టీఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్, పోచంపాడ్) విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, శివప్రసాద్, పసుపుల రఘునాథ్, గోవర్ధన్, ఎంవీఆర్ చారి, గంగాకిషన్, గంగాధర్, డాక్టర్ పోచన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలి

పెర్కిట్, ఫిబ్రవరి 24: ఓటు హక్కు వినియోగంపై రెవెన్యూ, పోలీస్, విద్యా శాఖల ఆధ్వర్యంలో శనివారం ఆర్మూర్ పట్టణంలో టుకె రన్ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఐటట్‌ఫర్‌షూర్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా నుంచి అంబేద్కర్‌చౌరస్తా వరకు 2కె రన్‌లో పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గజానాన్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఆర్మూర్ సీఐ రవికుమార్, ఎంఈవో రాజగంగారాం, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్ పాల్గొన్నారు.



2కె రన్‌లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు


ప్రవచనాలలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు | ప్రవచనాలు చేస్తున్న గరికపాటి | హాజరైన ప్రజలు

గరికపాటి ప్రవచనాలు వ్యాక్సిన్ లాంటివి

- ధర్మబీజం కార్యక్రమంలో ఎంపీ అర్వింద్
- ఆసక్తిగా సాగిన గరికపాటి ప్రవచనాలు

నిజామాబాద్‌అర్బన్, ఫిబ్రవరి24: గరికపాటి నర్సింహారావ్ ప్రవచనాలు వ్యాక్సిన్ లాంటివని నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అర్వింద్ అన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని పాత కలెక్టర్ మైదానంలో ధర్మపురిఅర్వింద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మబీజం ఏక్‌శ్యామ్ శ్రీరాంకే నామ్‌కే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ గరికపాటి ప్రవచనాలు వింటే ఎటువంటి దురాలోచనలు దగ్గరికి రావని ఆయన మన ఇందూరుకు రావడం మన అందరి అదృష్టమన్నారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నర్సింహారావ్ ఇచ్చిన ప్రవచనాలు ఆలోచింప చేసే విధంగా చలోక్తులతో సాగాయి. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మిక గాయకుడు కన్నయ్య మిట్టల్ నిర్వహించిన భజన పాటలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో ఔత్సాహికులు కార్యక్రమానికి హాజరై ప్రవచనాలు, భజన పాటలను ఆస్వాదించారు. కార్యక్రమంలో అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్‌పాల్‌సూర్యనారాయణ, రాకేష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బీఆర్ఎస్ హయాంలో పార్టీ నేతలకే సంక్షేమ పథకాలు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

పెద్దబజార్, ఫిబ్రవరి 24: బీఆర్ఎస్ హయాంలో పార్టీ నేతలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. పేదలకు దక్కాల్సిన సంక్షేమ పథకాలను పార్టీ అనుచరులకే అప్పగించి అవినీతికి మారుపేరుగా నిలచిందని ఆరోపించారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు జిల్లాకు 2,230 మంజూరైతే పూర్తైనవి 648 అని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక కూడా నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిందన్నారు. నగరంలో అండర్‌గ్రౌడ్ పేరుతో కోట్ల రూపాయలను స్వాహా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు తప్ప ఏమీ మాట్లాడడం లేదని, మేనిఫెస్టోలో ఉన్న అన్ని హామీలను అమలు చేయాలన్నారు. విలేకరుల సమాశంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, బీజేపీ నాయకులు పోతన్‌కర్‌లక్ష్మీనారయణ,కార్పోరేటర్ మాస్టర్ శంకర్, హేమలత శ్రీనివాస్, సుక్కమధు, పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇందల్‌వాయి, ఫిబ్రవరి 24: సిర్నాపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోగల సిర్నాపల్లి, నల్లవెల్లి, డొంకల్ గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ డిచ్‌పల్లి అసిస్టెంటెంట్ రిజినల్ ఇంజనీర్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకనటలో తెలిపారు. మెరుగైన విద్యుత్ సరఫరా చేయడానికి మరమ్మతులు చేపట్టేందుకు ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్లాట్లను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పెద్దబజార్, ఫిబ్రవరి 24: రిటైర్ట్ ఉపాధ్యాయుల ప్లాట్లను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పంచాయత్‌రాజ్ టీచర్ల, కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1991-92లో సొసైటీ వారు ఇతర భూములతోపాటు 171వ సర్వే నంబర్‌లో 8 ఎకరాల 5 గుంటల భూమిని తమ సంస్థ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని వివరించారు. తమ భూమిని ఆక్రమించిన వారిపై విచారణ జరిపి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో సభ్యులు కిష్టయ్య, గంగాధర్, భోజగౌడ్, శ్రీరాములుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో బార్‌కౌంటర్‌కు నిప్పు

ఖిల్లా,ఫిబ్రవరి24: మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి ఎంఎస్ఆర్ బార్ కౌంటర్‌పై పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన ఘటన శుక్రవారం రాత్రి రెండోటౌన్ పరిధిలో చోటుచేసుకుంది. మద్యం తాగి ఉన్న ప్రీతం అనే వ్యక్తి బార్‌లో హంగామా చేసినట్లు బార్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.


సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న రాజేశ్వర్

సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 24: జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ నాయకుడు రాజేశ్వర్ శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీగా పనిచేసి తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరి మరోసారి ఎమ్మెల్సీ అయ్యారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎమ్మెల్సీ పదవి ఆశించినా ఎమ్మెల్సీ ఇవ్వకపోగా, రాష్ట్ర క్రిష్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి రావడంతో ఆ పదవి రద్దైంది. గతంలో కాంగ్రెస్ పార్టీలోనే రాజకీయ జీవితం ప్రారంభించిన రాజేశ్వర్ తిరిగి సొంత గూటికి చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో సీఎంను కలువడం జిల్లాలో చర్చనీయాంశమైంది. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ స్థానాన్ని గెలువాలనే ప్రయత్నంలో కాంగ్రెస్‌పార్టీ ఇతర పార్టీల నేతలను పార్టీలో చేర్చుకుంటోంది. ఈ క్రమంలోనే జిల్లాలోని క్రిష్టియన్, ఇత రవర్గాల ఓట్లను తమ వైపునకు తిప్పుకునేందుకు రాజేశ్వర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

మీసేవా కేంద్రాలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు: ఆర్డీవో

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి24: మీసేవ కేంద్రాలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులని, ప్రభుత్వానికి సంబంధించిన అనేక సేవలను ప్రజలు మీసేవల ద్వారా పొందుతున్నారని నిజామాబాద్ ఆర్డీవో రాజేందర్ అన్నారు. శనివారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో మీసేవ నిర్వహకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మీసేవల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలన్నారు. ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు తమ సమస్యలను ఆర్డీవోకు వివరించారు. ప్రైవేటు, నెట్‌కేఫ్‌ల ద్వారా జరుగుతున్న తప్పిదాలను మీసేవలపై వేస్తున్నారని మీసేవాలన్నీ ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మీసేవా ఈడిఎంలు కార్తిక్, అర్జున్, శ్రీనివాస్, క్లవీన్, విశ్వనాథం పాల్గొన్నారు.